# బీఆర్ఎస్ గెలుపును ఆపలేరు



బడంగ్‌పేటకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దృశ్యం



మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన బీజేపీ మహిళలు మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరిన దృశ్యం

- **ఖాళీ అవుతున్న బీజేపీ, కాంగ్రెస్ నేతలు**
- **సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులవుతున్నారు**
- **విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి**

బడంగ్‌పేట, నవంబర్ 11: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బడంగ్‌పేటకు చెందిన బీజేపీ నాయకులు చక్రవర్తుల జగన్ మోహన్ చార్యులు, పెద్ద బావి భుజంగరెడ్డి, దర్శన్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన కర్రె కృష్ణ విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరారు. వారందరికి మంత్రి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలో ఆహ్వానించారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన అనూరాధ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో మంత్రి సమక్షంలో చేరారు. వారందరిని మంత్రి బీఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు పెరగడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బేజార్ అవుతున్నాయని ఆమె అన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలో బీజేపీ పార్టీలు ఖాళీ కావడం ఖాయమన్నారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టబోతున్నారన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి ఐదేండ్లలో జరిగిందని, ఇది ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పై ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయబోతున్నారన్నారు. బీజేపీ కేంద్రంలో చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలకు విసిగి పోయారన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తున్నదన్నారు. ప్రజలు సంక్షేమం కోసం పనిచేసే వారికి పట్టం కట్టబోతున్నారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బడంగ్‌పేట అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, మీర్‌పేట బీఆర్ఎస్ నాయకులు గౌరీ శంకర్, బండి మీన నగేష్ ఉన్నారు.

# అభ్యర్థులు 438.. నామినేషన్లు 650

- అత్యధికంగా నాంపల్లి, జూబ్లీహిల్స్ నుంచి అభ్యర్థులు
- రేపు పరిశీలన, 15 వరకు ఉపసంహరణకు గడువు
- మేడ్చల్ జిల్లాలో నామినేషన్లు వేసిన అభ్యర్థులు 310

సిటీబ్యూరో, నవంబరు 11/ మేడ్చల్ (నమస్తే తెలంగాణ): శాసనసభ ఎన్నికల ఘట్టంలో నామినేషన్ల దాఖలు పోటెత్తాయి. హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఏడు రోజుల్లో మొదటి ఐదు రోజులు నామమాత్రంగా నామినేషన్లు పడగా.., చివరి రెండు రోజులు పోటెత్తాయి. ఇండిపెండెంట్ అభ్యర్థులు మొదలు, ప్రధాన పార్టీల అభ్యర్థుల వరకు నామినేషన్లు వేయగా, బీఆర్ఎస్ అభ్యర్థులు జన సంద్రం నడుమ నామినేషన్లు వేశారు. ఇందులో భాగంగానే 438 అభ్యర్థులు 650 నామినేషన్ సెట్లు దాఖలు చేశారు. అత్యధికంగా నాంపల్లిలో 45 మంది అభ్యర్థులు 56 సెట్లు వేశారు. జూబ్లీహిల్స్‌లో 40 మంది అభ్యర్థులు, 53 నామినేషన్లు వేశారు. అత్యల్పంగా బహదూర్‌పురలో 16 మంది అభ్యర్థులు, సికింద్రాబాద్-కంటోన్మెంట్‌లో 18 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. కాగా, అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను సోమవారం ఎన్నికల అధికారులు పరిశీలించనున్నారు. ఉపసంహరణకు 15వ తేదీ వరకు అవకాశం ఉండగా.., అదే రోజు సాయంత్రం బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత వస్తుంది.

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నామినేషన్లు వేసిన అభ్యర్థులు 310**

| నియోజకవర్గం | నామినేషన్ వేసిన అభ్యర్థులు |
|---|---|
| మేడ్చల్ | 116 |
| మల్కాజిగిరి | 51 |
| కుత్బుల్లాపూర్ | 44 |
| కూకట్‌పల్లి | 47 |
| ఉప్పల్ | 52 |
| మొత్తం | 310 |

**ఏడు రోజుల్లో జిల్లాలో దాఖలైన నామినేషన్ల వివరాలు**

| నియోజకవర్గం | అభ్యర్థులు | దాఖలు చేసిన నామినేషన్ సెట్లు |
|---|---|---|
| ముషీరాబాద్ | 35 | 52 |
| మలక్‌పేట | 32 | 47 |
| అంబర్‌పేట | 27 | 40 |
| ఖైరతాబాద్ | 33 | 44 |
| జూబ్లీహిల్స్ | 40 | 53 |
| సనత్‌నగర్ | 22 | 37 |
| నాంపల్లి | 45 | 56 |
| కార్వాన్ | 24 | 35 |
| గోషామహల్ | 40 | 54 |
| చార్మినార్ | 22 | 31 |
| చాంద్రాయణగుట్ట | 21 | 33 |
| యాకత్‌పుర | 30 | 24 |
| బహదూర్‌పుర | 16 | 24 |
| సికింద్రాబాద్ | 33 | 57 |
| సికింద్రాబాద్-కంటోన్మెంట్ | 18 | 33 |
| | 438 | 650 |

## ఎన్ఎఫ్‌సీ ఉద్యోగులతో బీఆర్‌టీయూ సమావేశం



సిటీబ్యూరో, నవంబర్ 11(నమస్తే తెలంగాణ): తెలంగాణ అభివృద్ధిని వివరించే కార్యక్రమానికి బీఆర్‌టీయూ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే నియోజకవర్గాలు, ఉద్యోగుల కాలనీల వద్ద ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఉప్పల్‌లో ఎన్ఎఫ్‌సీ ఎంప్లాయిస్ గేట్ మీటింగ్ కేంద్ర ఉద్యోగులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య కారు గుర్తుకు ఓటెయ్యాలని ఉద్యోగులను కోరారు. తెలంగాణలో ఈ పదేండ్లు జరిగిన అభివృద్ధి కరపత్రాన్ని ఉద్యోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్‌సీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రూప్ చంద్, సభ్యులు సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతాం

*తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి సుధాకర్*

కవాడిగూడ, నవంబర్ 11: తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ముదిరాజ్‌ల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ముదిరాజ్‌లను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' జాబితాలోకి మారుస్తామని హామీ ఇవ్వడం అత్యంత దారుణమని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి సుధాకర్ అన్నారు. తమకు వ్యతిరేకంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గంగపుత్రులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం కవాడిగూడ బండ మైసమ్మనగర్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా ఈ విషయంపై కోర్టులో కేసులు ఉన్నప్పటికి కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాత్రమే కాంగ్రెస్ నాయకులు బీసీ డిక్లరేషన్ పేరుతో కొత్త నినాదం అందుకోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో ఉన్న గంగపుత్రుల ఓట్లు మీకు అవసరం లేదా? అని ఆయన ప్రశ్నించారు. ముదిరాజ్‌ల ఓట్ల కోసం ముదిరాజ్‌లను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' జాబితాలో మారుస్తామని చెబితే మాత్రం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గంగపుత్రులు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడంతో పాటు తమకు మద్దతు ప్రకటించే పార్టీలను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ప్రకటనలు చేస్తే మాత్రం కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి సామాజికవేత్త ఎస్బీ వీఆర్

మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఎస్‌బీ వాసుదేవరెడ్డి, పక్కన ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, నవంబర్ 11: ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కార్మిక నేత ఎస్‌బీ మోహన్‌రెడ్డి తనయుడు, సామాజిక వేత్త ఎస్‌బి వాసుదేవ రెడ్డి శనివారం మంత్రి కేటీఆర్ సమక్షంతో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ముఠా జయసింహ, సయ్యద్ అస్లం, రమేష్‌చారి, నాగులు యాదవ్, వెంకట్‌రామ్‌రెడ్డి, హమ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ గత ఐదేళ్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారని, నిత్యం జనం మధ్య ఉండే ముఠా గోపాల్‌కు మద్దతుగా పెద్ద ఎత్తున ప్రచారం చేసి గెలిపించుకోనున్నట్లు చెప్పారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని భావిస్తున్నారని అన్నారు.

## సబితా ఇంద్రారెడ్డికి ఎంఆర్‌పీఎస్ మద్దతు



కార్తీక్‌రెడ్డిని కలిసి మద్దతు ప్రకటిస్తున్న ఎంఆర్‌పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికారి ప్రతినిధి బండారి కరుణాకర్

కందుకూరు, నవంబర్ 11: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బండారి కరుణాకర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు కార్తీక్‌రెడ్డిని కలిసి మద్దతును ప్రకటించారు. జాతీయ వ్యవస్థాపకులు బీఎన్ రమేశ్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆల్ ఇండియా యువజన సంఘం కందుకూరు మండల అధ్యక్షుడు శ్రీను, దెబ్బడగూడ ఎమ్మార్పీస్ అధ్యక్షుడు మహేశ్, నర్సింలు, అంతయ్య, రామక్రిష్ణ, నవీన్, దరువుల అశోక్, చెవులపల్లి అశోక్‌లు ఆయనను కలిసి తమ నిర్ణయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ, మదిగలకు న్యాయం చేసేది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకుంటున్నట్లు వివరించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించడానికి అండగా ఉంటామని, ముందుకు రావం సంతోషంగా ఉందని తెలిపారు. భారీ మెజార్టీతో గెలిపించడానికి సహకరించాలని కోరారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపిస్తే మాదిగలతో ప్రజలకు న్యాయం చేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీస్ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీకి వినోద్ చారి రాజీనామా



తన రాజీనామా లేఖను ప్రదర్శిస్తున్న జన్నప్ప గారి వినోద్ చారి తదితరులు

వనస్థలిపురం, నవంబర్ 11: బీజేపీ పార్టీ బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బీజేపీ ఎల్బీనగర్ ఓబీసీ మోర్చా కో కన్వీనర్ జన్నప్ప గారి వినోద్ చారి ప్రకటించారు. శనివారం తన రాజీనామా లేఖను పార్టీ అధిష్టానానికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ముఖ్య మంత్రినేది ఓ డ్రామా అన్నారు. అడుగడుగునా బీసీలను అణగదొక్కుతున్నారని విమర్శించారు. మహిళలకు రిజర్వేషన్ల పేరుతో బీసీ మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు లేకుండా మోడీ కుట్రలు చేస్తున్నాడన్నారు. బీసీ కులాల జనగణన కూడా చేసేందుకు బీజేపీ సిద్ధంగా లేదన్నారు. తెలంగాణలో బీసీలను ముందు చూపించి ఉన్నత పదవులు మాత్రం ఆరు శాతం ఉన్న అగ్రవర్ణాల వారు అనుభవిస్తున్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కులు, రాజకీయ ప్రాధాన్యత కోసం పోరాడతామన్నారు. బీసీలను నిలువునా మోసం చేస్తున్న బీజేపీకి రాజీనామా చేసి, ఆ పార్టీని ఎల్బీనగర్‌లో ఓడించేందుకు పనిచేస్తామని వెల్లడించారు.